నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
బుధవారం 17, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



# సురవరం గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ప్రజానాయకుడు

## - నిరుపేదలు, రైతులు, రైతు కూలీల కోసం పరితపించేవారు

## - డిండి ఎత్తిపోతల పథకానికి త్వరలో మోక్షం

## - సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి






కోదాడ, మేజర్‌న్యూస్ : సిపిఐ అగ్ర నాయకుల్లో ఒకరు అయినా పార్టీమాజీ జాతీయ కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప కమ్యూనిస్టు యోధుడని, ప్రజా నాయకుడని, ఎప్పుడు రైతులు, నిరుపేదలు, రైతు కూలీల కోసం పరితపించేవారని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సిపిఐ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుపేద స్వతంత్ర సమరయోధుల కుటుంబంలో పుట్టిన సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలోని ఏఐఎస్ఎఫ్ఐలో చురుకుగా పాల్గొని అసంఘం జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా పార్టీలో ఎదిగి పార్టీ జాతీయ అధ్యక్షుడు స్థాయికి ఎదిగిన గొప్ప కమ్యూనిస్టు యోధుడని అన్నారు. కమ్యూనిజం ఒక ఐడియా లిజమని, వ్యక్తిగతంగా కమ్యూ నిజాన్ని అభిమానిస్తానని మంత్రి ఉత్తమ్ అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా తనకు జిల్లాలో కమ్యూనిస్టులతో సుదీర్ఘ అనుబంధం ఉందని గుర్తు చేశారు. కోదాడ, హుజూర్‌నగర్లలో తనకు పద్మావతికి కమ్యూనిస్టుల సహకారం మరువలేనిది అన్నారు. కమ్యూనిస్టులు సమాజంలో అంతర్భాగమని, వారి పోరాటఫలితంగానే అనేక సంస్కరణలు, అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, అందువల్ల వారు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలని కోరారు. కమ్యూనిస్టులు బలంగా ఉండాలనేదే నా కోరిక అని అన్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉండాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ఎత్తిపోతల పథకాలను నిర్వహించాలని దశాబ్దాల తరబడి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాట ఫలితంగానే జిల్లావ్యాప్తంగా అనేక లిఫ్టు పథకాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చాయని, ఏ ప్రభుత్వంలో లేని విధంగా ప్రస్తుతం తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న డిండి ఎత్తిపోతల పథకానికి త్వరలో మోక్షం లభిస్తుందని, నీటిపారుదల శాఖ మంత్రిగా తనకు అవకాశం రావడం అదృష్టం అన్నారు. ఉమ్మడి జిల్లాలో అన్ని లిఫ్టులను పూర్తి చేస్తామని తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ మిగతా 3లో

# తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్సీ ఆకస్మిక తనిఖీ



తిరుమలగిరిసాగర్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్, పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆఫీస్‌ను ఆకస్మి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్, పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆఫీస్‌ను ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి ఎస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్‌లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి మాట్లాడు తూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలస త్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలా పాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారి పై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సాగర్ సిఐ శ్రీను నాయక్, తిరుమలగిరి యస్ఐ వీర శేఖర్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.నాగం వర్షిత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజాం రజాకారుల కబంధ హస్తాల నుండి హైదరాబాద్ సంస్థాన విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17ను తెలంగాణ దినోత్సవాన్ని, ఎంఐఎం పార్టీకి భయపడి నిర్వహించకపోవడం బాధాకరం అన్నారు. కేవలం హిందూ పండుగలకు ఆంక్షలు విధిస్తూ, తెలంగాణ విమోత్సవ దినోత్సవ పేరు చెప్పడానికి భయపడి ప్రజా పాలన పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించడం దురదృష్టకరం అన్నారు. గత బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకికొమ్ముకాయడమే పనిగా పనిచేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ అధికారం చలాయిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ విమోత్సవా దినోత్సవాన్ని ఎందుకు నిర్వహిస్తలేదనీ, ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని షాపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు దేవాలయ ప్రధాన పూజారి కారంపూడి నరసింహచార్యులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం కృష్ణుని తొట్టెలో వేసి గ్రామస్తులు పాటలు పాడారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యూత్ పెద్ద గొల్ల సత్యనారాయణ, జాల నరసింహ, గ్రామభజన బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.


# రైతాంగ సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాట దినోత్సవంగా ప్రకటించాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః రైతాంగ సాయుధ పోరాటాన్ని తెలంగాణ స్వాతంత్ర్య పోరాట దినోత్సవంగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ వారోత్సవాలలో భాగంగా తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన మండ లకేంద్రంలో ఆనాడు రజకార్లకు వ్యతిరేకంగా పోరాడి 8 మంది అమరులైన టువంటి పోరాట యోధులకు గుర్తుగా ఏర్పాటు చేసుకున్న అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాగీర్ధార్లు, జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో మల్లారెడ్డిగూడెం చరిత్ర మరువలేనిదని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి వేల ఎకరాలను పేదప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదని తెలిపారు.సాయుధ పోరాటాన్ని కొన్ని పార్టీలు మొత్తం రంగు పూసుకుని మాట్లాడుతున్నాయని అన్నారు.సాయుధ పోరాటంలో పాత్ర లేనటువంటి బిజెపి పార్టీకి నేడు సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఆనాడు ఎర్రజెండా చేతపట్టుకుని వేల మంది రైతులు అమరులైన టువంటి చరిత్ర చెరిగిపోనిది అన్నారు. సాయుధపోరాట స్ఫూర్తినిగా కొన్ని పార్టీలు రంగు పూసుకుని మాట్లాడుతున్నాయని అన్నారు. ఆనాడు ఎర్ర జెండా చేతపట్టుకుని వేలమంది అమరులైనటువంటి చ రిత్ర చెరిగిపోనిది అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తిని తీసుకుని ప్రతి ఒక్కరు పేదప్రజల పక్షాన, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు ఉస్తేల వీరారెడ్డి సతీమణి రాములమ్మ ఐదవ వర్ధంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవవి, కోటమ్మ, గంధం మంగయ్య, షేక్ జియాలుద్దీన్, తాళ్లూరి సత్యం, తాళ్లూరు శ్రీను, తోకల సైదులు, చిత్తలూరి ధనలక్ష్మి, యేసు, వెంకటరెడ్డి, రామారావు, సాయి, అంకరాజు, నాగేశ్వరరావు, వెంకటి, విజయ్, పుల్లయ్య, కృష్ణమూర్తి, కొండారెడ్డి పాల్గొన్నారు.

# విషసర్పాలకే ప్రాణ రక్షణ కల్పిస్తున్న స్నేక్ వెంకట్



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గెంట్యాల రాములుశారద దంపతుల ఐదవ సంతానం వె ంకటేష్ చిన్ననాటి నుండి వన్యప్రాణులు, జంతువుల పట్ల ఎంతో ప్రేమగా మక్కువతో ఉండేవాడు.తన చుట్టుపక్కల వారు పాములను చంపి వేస్తుంటే చిన్ననాటి నుండి చెల్లించిపోయేవాడు. పాములను చంపడం కాకుండా వాటికి ప్రాణభిక్ష పెట్టాలనే ధృడ సంకల్పంతో పాములను ఏ విధంగా పట్టాలి అనే ఒక ఆలోచన చేస్తూ రంగారెడ్డి జిల్లా జీడిమెట్ల ప్రాంతంలో అటవీశాఖ శిక్షణా కేంద్రంలో పాములను పట్టడం నేర్చుకుని గత నాలుగు సంవత్సరాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడ ఎవరి ఇంటికైనా, ఏ కార్యాల యానికి అయిన విషసర్పాలు వచ్చిన వెంటనే చాకచక్యంగా వ్యవహస్తూ విషసర్పా లను బంధించడానికి దర్శన మిస్తూంటాడు. బంధించిన పాములను జనవాసాలకు దూరంగా అటవీ ప్రాంతంలో వదిలేసి ప్రాణభిక్ష పెడుతున్నాడు. ఈ ప్రకృతిలో ప్రతి అవసరమైనదని, వాటి ప్రత్యేక ప్రత్యేకతలు పలు రకాలుగా వివరిస్తున్నాడు. పలువురు వెంకటేష్‌ను అభినందిస్తున్నారు. సెల్‌నెంబర్. 7995588770 సంప్రదించగలరు.

# మర్యాదపూర్వకంగా ఇబ్రహీం శేఖర్ కలిసిన కాన్సిరాం



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాజీ ముఖ్యమంత్రి మాయావతి స్వయంగా తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రహీం శేఖర్‌ను నియమించారు. బిఎస్‌పి రాష్ట్ర నాయకులు కత్తుల కన్సిరాం నూతన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ఇంటికి వెళ్ళి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాన్సిరాం మాట్లాడుతూ ఈ నియామకం తెలంగాణ పార్టీకి కొత్త దిశ, కొత్త శక్తి నింపుతుందని భావిస్తున్నానని అన్నారు. అన్ని కులాల వర్గాలను కలుపుకొని బహుజన హక్కుల అభ్యున్నతి కోసం సమగ్ర పోరాటాలు నూతన అధ్యక్షుడు ముందుకు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో బిఎస్‌పి మరింత బలంగా ఎదుగుతుందని, అన్ని కులాల ఐక్యతతో మాయావతి ఆశయ సాధనలో బిఎస్‌పి శ్రేణులు చేయాలన్నారు.

# ఆర్ అండ్ బి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన నిమ్మనగోటి శ్రీనివాస్



అడ్డగూడూరు మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో చౌళ్లరామారం గ్రామానికి చెందిన నిమ్మనగోటి శ్రీనివాస్ వరంగల్ ఎన్‌ఐటిలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో టీచింగ్ ప్యాకాల్ట్‌గా పనిచేస్తు కష్టపడి చదివి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏ ఈ గా జాబ్ సాధించి అందులో పనిచేస్తూనే ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లోకి చేరి ఏ ఈ స్థాయి నుండి డి ఈ స్థాయికి ఎదిగి ఆర్ అండ్ బి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసిన శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే సాల్వాతో సన్మానించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. మండలానికి గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి తదితరులు పాల్గొన్నారు.

# శివమహదేవ దేవాలయ నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ పరిధి లింగోజిగూడెం శివమహాదేవ దేవాలయ నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతన దేవాలయ చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య, ధర్మకర్తలుగా బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మందోరి నరేష్, చెరుకు సాయిబాబాలను దేవాలయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్, ఆందోల్ మైసమ్మ దేవాలయ జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డిలు కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిఎన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ, మాజీ పట్టణ కమిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండ మీది మల్లేష్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, కాంగ్రెస్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందా

# బుర్రకథ, యక్షగానం కళాకారునికి జాతీయ ఉత్తమ పురస్కార అవార్డు

### అభినందనలు తెలిపిన పలువురు నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 17న తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్‌లో జరగబోయే విశ్వకర్మ మహాయజ్ఞ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఎంపిక చేశారు. అందులో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్‌లో రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన విశ్వకర్మల జాతియ అవార్డు పురస్కార కార్యక్రమానికి పలువురు మేధావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని పలువురు కళాకారులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవార్డులను అందజేసింది. అందులో భాగంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్రకథ, యక్షగానం కళాకారుడు బాణాల రంగాచారికి జాతీయ అవార్డు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం జిల్లాలోని పలువురు కళాకారులు రంగాచారికి అవార్డు రావడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నాలాంటి ఎంతో మంది నిరుపేద కళాకారులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అలాంటి వారందరిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి తగిన ప్రోత్సాహం కలిపించి కళాకారులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడుతున్న కలలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి ముందుకు తేవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఒక్క కళాకారుడికి న్యాయం చేసి ఆర్థిక చేయూతనందించాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. నాలాంటి ఎంతోమంది కళాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకం లేకపోవడంతో పురాతన కలలు మరుగున పడుతున్నాయి అన్నారు. ఇకనైనా ప్రభుత్వం గుర్తించి నేటి సమాజంలో భాగమవుతున్న ప్రజా కళాకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు నాకు అందజేయడం నాకు అదృష్టంగా భావిస్తానన్నారు. నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు శ్రీ పీఠాధిపతులు వీర ధర్మజ స్వామి, అవార్డు ముఖ్య అతిథులు గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి, నిర్వాహకులు పోలోజు రాజకుమార్, వంగాల. శాంతి కృష్ణచార్య తదితర పెద్దలచే ఈ అవార్డులు అనుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలంలోని చింతపల్లి మండలం మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, పలువురు నాయకులు రంగాచారినీ అభినందించారు. అదేవిధంగా మాల్ మార్కెట్‌కు చెందిన డాక్టర్ సోమయ్య కు అవార్డు బహుకరించి ఘనంగా సన్మానించారు.

# సురవరం గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ప్రజానాయకుడు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటిమని వాటి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలోనే ఈ రెండు నియోజకవర్గాలని అభివృద్ధి పదంలో ముందు ఉంచుతానని పునరుద్ఘాటించారు. రెండు నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి వివరించారు. గత 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కమ్యూనిస్టులు కూడా పోరాటం చేసిన ఫలితం లేదని, తమ ప్రభుత్వం వచ్చాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చామని, దొడ్డు బియ్యం బదులు సన్నబియ్యం ఇస్తున్నామని కమ్యూనిస్టులు ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. సిపిఐ పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు మునుగోడు మాజీ శాసనసభ్యులు సూర్యాపేట జిల్లా సిపిఐ ఇన్చార్జి పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి జీవితం అత్యంత ఆదర్శనీయమని, ఆయన ఆదర్శకమ్యూనిస్టు అని, తన యావత్ జీవితం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అంకితం చేశాడని కొనియాడారు. జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, గన్న చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేటు మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, మేకల శ్రీనివాసరావు, బద్దం భద్రారెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, డి.ధనుంజయ నాయుడు పుస్తెల సృజన, అల్తాఫ్ హుస్సేన్, సిపిఎం నాయకులు ములకలపల్లి రాములు, మల్లు నాగార్జున రెడ్డి, ఎస్.కె లతీఫ్, రెమిడాల రాజు, కొండ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో గోరుపల్లి సంతోష్ రెడ్డి తండ్రి గోరుపల్లి తిరుపతిరెడ్డి ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకుడు కొండ సోంమల్లు తండ్రి కొండ సోమయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ, నేవూరి ధర్మేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయలేకపోతే రాజీనామా చేయాలి



మోత్కూర్, మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయినట్లయితే కాంగ్రెస్ మంత్రులు రాజీనామా చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపకులు హెచ్ సునీల్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం హామీల అమలు చేయలేకపోతే రాజీనామా చేయాలని కాంగ్రెస్ మంత్రులకు శాలువా కప్పి వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్య, వైద్యం కార్పొరేట్ వ్యవస్థలో ప్రతి ఒక్కరికి ఉచితంగా అందించలేక పోతే రాజీనామా చేయాలన్నారు. మెరుగైన విద్య, వైద్యం అందేంతవరకు విద్యార్థుల రాజకీయ పార్టీ ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఇచ్చగిరి కమలాకర్, గోకరి అనిల్ కుమార్, మాధవ్, కోసిగా అనికేత్, సాత్విక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవ చేయడంతోనే పార్టీ బలోపేతం

### – సేవా పక్వాడా పట్టణ కన్వీనర్ ఆలే చిరంజీవి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః సమాజానికి సేవ చేయడంతోనే పార్టీ బలోపేతం అవుతుందని భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడా పట్టణ కన్వీనర్ ఆలే చిరంజీవి అన్నారు. పట్టణ కేంద్రంలోని పిబి గార్డెన్స్‌లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన అధ్యక్షతన సేవా పక్షం పట్టణ కార్యశాల నిర్వహించారు.




అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ సేవా పక్షం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు సేవ చేయడం, పార్టీ ఆవిష్కరించిన సంకల్పాన్ని ప్రతి కార్యకర్త గ్రామస్థాయికి తీసుకెళ్ళేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆలే చిరంజీవి మాట్లాడుతూ సేవా పక్షం కేవలం కార్యక్రమం కాకుండా ప్రతి కార్యకర్తల హృదయంలో ఉండే నిబద్ధత సమాజానికి సేవా చేయడం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా పక్షం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ పట్టణ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కడారి ఐలయ్య, బత్తుల జనార్ధన్, చికూరు ప్రభాకర్, పట్టణ కమిటీ ప్రదాన కార్యదర్శులు బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వంగాల రమాకాంత్, గుండెబోయిన వేణు యాదవ్, శివ ప్రసాద్, వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

### – కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ వాళ్ళ సోదరుడు పబ్బు శివ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ విషయం పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ తెలుసుకోని వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ, మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ–సతీష్, తోర్పునూరి రివి, చెరుకు రాజు, ఉడుగు నర్సింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్

బీబీనగర్,మేజర్,న్యూస్ః భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు.మంగళవారం సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని బ్రహ్మణపల్లిలో కుమ్మిడి కోదండరాం రెడ్డి స్వాతంత్ర సమరయోధులు కొలను శివారెడ్డి విగ్రహాలకుఅదేవిధంగా రాఘవాపురం గ్రామంలో జంగా ఎల్లయ్య,వంగరి సీతయ్య స్తూపలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 1న రావి నారాయణ రెడ్డి, బుద్దం ఎల్లారెడ్డి,మాఖుం మొయినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజు నిజాం తాబేధారలుగా,జాగిర్ధారులు, దొరలు,దేశముక్‌లు, భూస్వాములు విచ్చల విడిగా దోపిడీ దౌర్జన్యాలు,వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సమరశఖం పూరించారని తెలిపారు.4వేల మంది అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం రాజుని గద్దెదించి తెలంగాణ భారత యూనియన్‌లో విలీనం చేశారని తెలిపారు.నాటి కమ్యూనిస్టు నాయకుల ఫలితంగానే 10లక్షల భూమి ప్రజల సొంతమైందని తెలిపారు. సాయుధ పోరాట యోధుల ఆశయాలను సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్,సహాయ కార్యదర్శి సార కృష్ణ, కనబోయిన వెంకటేష్, ఉప్పునూతల నర్సింహ, అంజయ్య, కిష్టయ్య, సాయిలు, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# పోషణ్ బీ పడయీ బీ శిక్షణ




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ ఐసిడియస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్ వాడి టీచర్లకు పోషణ్ బీ పడయీ బీ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సులభంగా అర్థమయ్యే విధంగా ప్రయోగ కృత్య పద్ధతులలో నిర్వహించారు. ఈ సందర్భముగా సిడిపిఓ యస్ జ్యోత్స్న మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ ఎంత అవసరమో చదువు కూడా అంతే అవసరం అని, బాల్య దశలోనే బిడ్డ కు సరియైన ఆహారం, విద్య అభివృధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. 3 నుంచి 6 సంవత్సరాలు వయసు గల పిల్లల అందరికి మంచి పోస్టికాహారం, శారికక, మానసిక, సామజిక అభివృధికి ప్రీ స్కూల్ కార్యక్రమాలు సక్రమముగా నిర్వహించాలన్నారు. ముర్రుపాల అవశక్యత, ఉపయోగాలను,బిడ్డకు అనుబంద ఆహారం ఏ వయసులో ప్రారంభించాలనే విషయాల గురించి తెలిపారు. పిల్లల లో పెరగుదల పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని బరువు తక్కువ, ఎదుగుదల సరిగి లేని పిల్లలు విషయములో అంగన్ వాడి టీచర్లు ప్రత్యక శ్రద్ధ వహించి వారి సమగ్ర పెరుగుదల కు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ లు సిహెచ్ జ్యోతి,యాక పాషా బేగం, షమీం బేగం, మధురమ్మ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులు శారీరకంగా మానసికంగా ఎదగడానికి

# ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలి

### - చండూర్ ఆర్డీవో వందనపు శ్రీదేవి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎదగడానికి ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలనీ చండూర్ ఆర్డీవో వందనపు శ్రీదేవి సూచించారు.ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక సత్య ఫంక్షనల్ హాల్‌లో అంగన్వాడి టీచర్లకు పోషణ్ బీ పడాయి బీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన ప్రతి బిడ్డకు పోషణ, చదువు అవసరం అని తెలిపారు.ప్రతి బిడ్డకు మంచి పౌష్టికాహారం అందిస్తూ, బిడ్డ అన్ని రకాలుగా ఎదగడానికి సమగ్ర అభివృద్ధికి మీ వంతుగా మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పోషక ఆహారం అందించాలని కోరారు. అంగన్వాడి టీచర్స్‌లకు ప్రాక్టికల్‌గా కొన్ని కార్యక్రమాలను చేయించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఇంచార్జి తహసీల్దార్ నెలపట్ల నరేష్, సిడిపిఒ లావణ్య కుమారి ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్స్ ఎం.శివేష, ఎం.నాగ మణి, ఎన్.సునీత, జే.యాదమ్మ, చిట్యాల, మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సహస్ర ఫౌడేషన్ ఆధ్వర్యంలో హోమియో నివారణ ఔషదాలు పంపిణి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః సహస్ర ఫౌడేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపిడీఓ బి సందీప్, ఎంపీఓ అంజిరెడి, కార్యాలయ సిబ్బందికి హోమియో నివారణ ఔషదాలు వితరణ చేశారు. ఈ సందర్బంగా సహస్ర ఫౌడేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ.. వర్షకాలంలో అంటు



వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# పంటల పై రైతులకు సూచనలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఇందుర్తి శివన్నగూడ గ్రామాలలో పత్తి పంట పొలాలను మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి వేణుగోపాల్ సందర్శించారు. అక్కడున్న రైతులతో మాట్లాడారు. రసం పీల్చు పురుగుల ఎర్రనల్లి ఉధృతిని గమనించి వేణుగోపాల్ రైతులకు పలు సూచనలు చేశారు. పత్తిలో తామర, ఎర్రవల్లి వంటి రసం పీల్చే పురుగు ఆశించినవని వారికి వివరించారు. ఫిప్రొనిల్ం అసిటామిక్లోప్రిడ్ 400 గ్రా॥ డిఫెంతియురాన్ 400ఎంఎల్, క్లోర్‌ఫెనాపైర్ 300ఎంఎల్, అజాక్సీస్ట్రోబిన్ 200ఎంఎల్, వేపనూనె 1500 పిపిఎమ్ం (టీ-స్టేన్) ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి ఒక ఎకరా పత్తి పంట పై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి సహస్ రైతులు పాల్గొన్నారు.

# కొత్త రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ రద్దు చేయాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కొత్త రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ రద్దు చేయాలని భీమనపల్లికి చెందిన చిన్న, సన్నకారు రైతులు బాధితులు మంగళవారం తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. తాము పూర్తిగా భూమిపై ఆధారపడినట్లు రైతులు తాసిల్దార్ ఎదుట వాపోయారు. ప్రభుత్వం పాత అలైన్మెంట్ కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వాలు బలవంతంగా తమ వద్ద నుంచి భూములను లాక్కోవద్దని ఈ సందర్భంగా వారు కోరారు. త్రిబుల్ ఆర్ బాధితులు వస్తున్నారని సమాచారంతో స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాదితులు జిల్ల కిశోర్, నారెడ్డి, రఘుమారేడ్డి, వస్పురి లింగయ్య, శ్రీ కాంత్, నీల నర్సింహ, నాగేష్,నీల దేవేందర్, కాస వేంకటయ్య, సత్తయ్య, తుప్పల లింగయ్య, రేవెల్లి సహదేవ్, చిలివేరు లింగయ్య,ఎల్లపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

చండూరు, మేజర్‌న్యూస్ : మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చండూరు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో భవనాలు శిథిలావస్థలో చేరి కూలిపోతున్నాయని, వెంటనే సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. విద్యార్థులకు మూత్రశాలలు,మరుగుదొడ్లు సరిపడా లేవని నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్టల్స్‌లలో అద్దె భవనాలలో ఉంటున్నటువంటి వాటికి సొంత భవనాలు నిర్మించాలని, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, తలుపులు, కిటికీలు రిపేరు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే తమ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో సంఘం మండల నాయకులు పల్లె రాజు, చరణ్, మహేష్, కిరణ్, మనీషా, సరిత, కల్పనా పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర, జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ ఆదేశానుసారం రెండు రోజుల ఫ్లెక్సీ షాపుల బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు వలందాస్ మహేష్, బోయిని పరమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బందు పోస్టర్‌ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై ఫ్లెక్సీ మెటీరియల్, కలర్స్, ముడి సరుకులపై జీఎస్టి విపరీతంగా పెరిగాయని అన్నారు. రవాణా ఖర్చులు కూడా విపరీతంగా పెరగడం చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుందని,దీనిపై ఆధారపడినటువంటి అనేక మందిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బంది కలుగుతుండడంతో తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ వారి ఆదేశానుసారంగా 17 ,18 రెండు రోజులపాటు ఫ్లెక్సీ షాపులు బంద్ ప్రకటించారన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే స్ఫూర్తితో ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రంలోని 2వ వార్డు గాంధీ నగర్ కాలనీకి చెందిన మెట్టు మారమ్మ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తన వంతుగా రూ.5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్లా వేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో యాసరాణి సైదులు, యాసరాణి యాదయ్య, యాట గౌరయ్య, మెట్టు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోని 5వ సంవ త్సరంలో అడుగుపెడుతున్న వేళ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భవ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి మాట్లాడుతూ.. పలు వ్యయ ప్రయాసల ద్వారా చౌటుప్పలలో కోర్టు ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు. న్యాయపరమైన ఎలాంటి ఇబ్బందులను దూరం చేయడం పట్ల కోర్టు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జిల్లా రమేష్, సహాయ కార్యదర్శి అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, దేశగోని శ్రీశైలం, ఖయ్యుమ్, జ్యోతి న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మునగాల మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం మొదలవుతుంది ఈ కార్యక్రమంలో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్య సేవలు సులభంగా అందజేయడం దీనిలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేటట్లుగా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని రేపాల మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ రవీందర్ తెలిపారు. నేత్ర పరీక్షలు రక్తపోటు రక్తంలో చక్కెర, దంత పరీక్షలు నోటి రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు రక్తహీనత పరీక్షలు తెలియ మానవ సేవలు టీబీ పరీక్ష సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయించబడును ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయటం జరుగుతుందని డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ రవీందర్ తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని ఆరోగ్య సేవలు అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మండల రెవెన్యూ అధికారి సరిత మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని వైద్య సేవలు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.భాస్కర్ రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

## పాఠాలతో పాటు సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు

### - మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి

### - ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలతో పాటు సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు అని మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి అన్నారు. గురుపూజ దినోత్సవం సందర్భంగా మునుగోడు మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులతో పాటు మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం పాఠాలతో సమాజానికి ఉపయోగపడే పౌరులను అందిస్తారని కొనియాడారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని నింపి వారిని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని గుర్తు చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైన వారికి శాలువాలు కప్పి, షీల్డలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి సుంకరీ భిక్షం గౌడ్, మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం, ఊకోండి జిల్లా పరిషత్ జిహెచ్ఎం రాధిక, కిష్టాపురం జిల్లా పరిషత్ జిహెచ్ఎం చెరుకుపల్లి వెంకన్న, మునుగోడు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బాల ప్రసాద్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ, పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా, పిఆర్టియుటిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి, ఉపాధ్యాయులు జి.సత్తిరెడ్డి, రత్నయ్యా జి.నరసింహ,డి.కళావతి, పెరిక నరసింహ, అపర్ణ, లక్ష్మీప్రసన్న, సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మహాసభలను విజయవంతం చేయండి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం )జిల్లా కార్యదర్శి యం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలు ఈ నెల 19 జరగనున్నాయని,ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో రవాణా కార్మికులు వస్తువులను రవాణా చేయడంలో, ప్రజలను గ్రామాలనుండి మండల, పట్టణాలకు చెరవేయటంలో ఆటో రంగ కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు సర్వీసు చేస్తున్నారు.ఆటో కార్మికులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు రకరకాల జరిమాలు విదిస్తూ కార్మికులను ఆర్థిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వారికి ఎలాంటి భద్రత లేదు. కుటుంబాలకు భరోసా లేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు.రోడ్డు ప్రమాదాల వలన వారి కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయి. దేశవ్యాప్తంగా ఎ ఐటిడబ్ల్యూఎఫ్ రవాణా కార్మికులకు కేంద్ర ప్రభుత్వము సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్నా, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించింది కానీ, స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసింది.ఆటో కార్మికులు ఈఎంఐలు కట్టలేక కుటుం బాల్ని సాధలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయన్నారు. ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. డీజిల్ పెట్రోల్ రేట్లు పెరిగాయి ఇన్సూరెన్స్ ప్రీమియం చార్జీలు పెరిగాయి కానీ ఆటో కార్మికుల ఆదాయాలు పడిపోయాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ తెచ్చి కార్మికులపై జరిమానాలు, శిక్షలు పెంచితే రోడ్డు ప్రమా దాలు అరికట్టలేరని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఐక్య ఉద్య మాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయ కులు పంతం వెంకన్న, స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఎ.యల్లయ్య, బి.నాగయ్య, యం.సైదులు, గణేష్, వీరయ్య నాయక్, తులస్య,కృష్ణ పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ బి పడాయి బి కార్యక్రమం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని 3సెక్టార్లు, నాంపల్లి మండలం పసునూరు సెక్టార్ టీచర్స్ అందరికీ పోషన్ భీ పడాయి భీ ట్రైనింగ్ 17/09/2025 వరకు ఇవ్వడం జరుగుతుంది అని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ఈ ట్రైనింగ్ లో ప్రీ స్కూల్ గురించి అలాగే పోషకాహారం గురించి, లోప పోషణను నివారించడానికి చేస్తున్న కార్యక్రమాలు, పిల్లల సమగ్రాభివృది కోసం ఆయా అంగన్వాడి సెంటర్లలో చేయవలసిన కృత్యాలు పై టీచర్స్‌కి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ట్రైనింగ్‌లో సూపర్వైజర్స్ సుగుణ, విజయ లక్ష్మీ, అంజమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీను, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రపాలకుడికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంగళవారం వివిధ కైకర్యాలలో వచ్చిన ఆదాయం. 23,36,360.

## పాల్ రెడ్డి ఫౌండేషన్ రామడుగుపాఠశాలలో 4,5 ఎంట్రన్స్ పుస్తకాల పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగు యందు పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగో తరగతి గురుకుల మరియు ఐదవ తరగతి నవోదయ ఎంట్రన్స్‌కు సంబంధించిన పుస్తకములను ప్రాజెక్టు డైరెక్టర్ పల్ రెడ్డి నరసింహారెడ్డి విద్యార్థులకు అందజేసినారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని విద్యార్థులకు సూచన చేసినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్ ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్ ఎస్.సంతోష్ కుమార్ శ్రీను ట్యూటర్ యు.జీవిత తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

### - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రాజపేట, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం రాజపేట మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వేలకోట్ల రూపాలతో గత పదేళ్లలో అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గాన్ని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల లోపే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, సిలివేరు బాలరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్, ఇంజ నరేష్, బల్ల మహేష్, నాయకులు నెమిల కేదారి గౌడ్, బల్ద శ్రీకాంత్, ఐరేని నవీన్, కళ్లెం పాండు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పోరాటం కమ్యూనిస్టులది.. ఆరాటం బిజెపిది

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పోరాటం కమ్యూనిస్టులది, ఆరాటం బిజెపిదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఈ మహోన్నతమైన పోరాటంలో మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదని చెప్పారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో బిజెపి పార్టీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు. పోరాట చరిత్ర గురించి మాట్లాడే హక్కు భాజపాక లేదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా 17న నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం సెంటర్లో జరగనున్న సభకు మాజీ సిపిఐఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ హాజరౌతున్నారని తెలిపారు. వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిలు మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాలలో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించడం అమరుల చిత్రపటాలకు పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి ద్విచక్ర వాహనలతో ర్యాలీలు నిర్వహించామని చెప్పారు. వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప పోరాటం, చరిత్రలో ఇలాంటి పోరాటం జరగలేదని భవిష్యత్తులో జరగదని చెప్పారు. ఈ పోరాటం భూమికోసం భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశంకు స్వాతంత్రం వస్తే1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో నైజాం నవాబు పాలిస్తున్న హైదరాబాద్ ఆస్థానమును భారత దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. బిజెపి నాయకులు ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం హాస్యస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సాయిధ రైతాంగ పోరాటాన్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. సాయిధ తెలంగాణ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పాటు జరిగింది. మూడువేల గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత కమ్యూనిస్టులదని చెప్పారు.4500 మంది అమరులయ్యారని వివరించారు. ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి విమోచన దినంగా హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని, నాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ చేతు నరికేశారని బందగి అమరుడయ్యాడని, గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య లాంటి తొలి అమరుడు, అమరవీరుల అర్పించిన రక్తాన్ని స్మరించుకుంటూ వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ ముగింపు వారోత్సవాలకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఇతర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, చిన్నపాకలక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం తహసీల్దార్ పీ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి భోజనం చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి బిడ్డకు పోషణతో పాటు విద్య అవసరం

## - పోషన్ బీ-పడాయి బీ శిక్షణ కార్యక్రమం : సీడీపీఓ నిర్మల



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పుట్టిన ప్రతి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇచ్చేందుకు పోషణతో పాటు వారికి విద్య కూడా చాలా అవసరమని నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ-పడాయి బీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం టీఎన్జీఎస్ భవన్లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించేంపదకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకవస్తుందన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. 0-6 సంవత్స రాలలోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి క్షేత్రాల గురించి ప్రేరణ. ఈసీసీఈ,పోషణ, వయసుకు తగ్గిన బరువు,ఎత్తులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ,విద్య,మెదడు పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రొజెక్టర్ సహాయంతో పిపిటి వీడియోలు ప్రజెంటేషన్ ద్వార సులభంగా అర్థమయ్యేలా, ప్రాక్టికల్ ఆక్టివిటీలతో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ,మల్లేశ్వరి, లక్ష్మమ్మ,మంజుల,శ్రీలత,పద్మ, సరస్వతి,ప్రణీత, వినోద కుమారి, స్వరూప అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీనం పై వాస్తవాలను వక్రీకరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



రాజపేట, మేజర్‌న్యూస్ : భారత దేశంలో తెలంగాణ విలీనంపై వాస్తవాలను వక్రీకరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వారోత్సవాలు సందర్భంగా మంగళవారం మండలంలోని రేణిగుంట గ్రామంలో సీపీఎం జిల్లా నాయకులు మంగ నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వీరుడు చింతలపూరి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి తెలంగాణ విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని అన్నారు. రాజపేట ప్రాంతంలో జమీందారులకు దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు చింతలపూరి రాంరెడ్డి అని ఆయన సేవలు వెలకట్ట లేనివి అన్నారు. 565 సంస్థానాల్లో రాజపేట సంస్థానం బలియమైనదని తెలిపారు. భూ సంస్కరణ అమలు కోసం పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మతాలకు కులాలకు అతీతంగా సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు. రామచంద్రానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో రక్షక దళాలను, సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను ఏకతాటి పైకి తెచ్చిన వీరుడు రామిరెడ్డి అన్నారు. 1925లో ఏర్పాటు అయిన ఆర్ఎస్ఎస్ ప్రజల మధ్య విధ్వంసాలు సృష్టిస్తూ కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ చరిత్రను వక్రీకరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. రానున్న రోజులలో చరిత్రను వక్రీకరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి యువత సన్మార్గంలో నడవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు నరసింహ, మాటూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నా ఓటు...నా హక్కు..





నేరడుగోమ్ము, మేజర్‌న్యూస్ : రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నేరడుగొమ్ము మండలంలో ఓట్ చోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నేరడుగొమ్ము మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు యాదవ్,నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు నేరడుగోమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామంలో తిరిగి ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నేరడుగోమ్ము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, ఎస్.కె.పాష, వాల్సింగ్, రామకృష్ణ, నాగటి హరీష్, బాలు, గడ్డం రేణయ్య, కుంభం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాన్ని తలపిస్తున్న చౌల్లేడు ఎస్సీ కాలనీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చౌల్లేడు ఎస్సీ కాలనీ వర్షాల వలన కాలనీ మొత్తం సముద్రాన్ని తలపిస్తోందనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాల వలన కాలనీలో నీరు నిల్వ వుండి, కాలనీ మొత్తం చెరువుల్లా మారిపోయిందని గ్రామస్తులు వృద్ధులు అవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇళ్ల చుట్టూ నిల్వ నీటితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రావడమే కష్టమైపోగా, విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సైతం విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారు. కాలనీకి సరైన డ్రైనేజీ, నీటి పారుదల వ్యవస్థ లేకపోవడం వల్లే ప్రతిసారి వర్షం పడితే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనీ విమర్శిస్తున్నారు. తక్షణం డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, రోడ్లను బలోపేతం చేయాలని, లేకపోతే ఈ సమస్య ప్రతి వర్షాకాలంలో మళ్లీ మళ్లీ ఈ విధంగా ఉంటుందని మండిపడుతున్నారు. కాలనీకి డ్రైనేజ్ మంజూరు అయిన గ్రామస్తులు ముందుకు వచ్చి నిర్మించకపోగ మండల కేంద్రం నుంచి వచ్చే వాళ్లను అడ్డుకుంటున్నారని విశ్వసనీయ వర్గాలు సమాచారం. మా ఎస్సీ కాలనీకి డ్రైనేజ్ మంజూరు అయిందని గ్రామస్తులు నిర్మించకపోగా, వేరే వాళ్ళు వచ్చి చేసేందుకు అడ్డుపడుతున్నారని కాలనీ వాసులు చెప్ప డం గమనార్హం. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని కాలనీలో నిలిచిన నీరును బయటకు పంపించి కాలనీ వాసులను వ్యాధుల బారిన పడకుండా చూడాలని వేడుకుంటున్నారు.